నేను చంపేనా?

పారనంది జగన్నాథస్వామి గారు, యమ్. ఏ., యల్. టి.

"సుందరీ, మధ్యాహ్నం జోగమ్మ ఏమిచెప్పిందో చూచేవా! ఏమిసాహసము! ఈఊళ్లోవాళ్లు ఏమైనా పుట్టిస్తారు. అమ్మా వీరినోటికి తలుపుద్వార బంధం లేదు. నీకు......"

"ఏమిటుంది?..."

"నీ కెవరు చెప్పేరు అని నేను అడిగితే, ఊరంతా అనుకొంటూఉంటే, ఎవరుచెప్పేరని అడుగుతావేమిటి? పిల్ల పెద్ద, ఆడ మొగ భేదము లేకుండా, అందరూ అంటూఉంటే ఎవరనిచెప్పేది? ఇంతమంది అనుకొంటూఉంటే నీకుమాత్రము తెలియదా అనుకొన్నాను. అవునులే నీతో ఎవరు చెప్తారు ఇట్టి నీచవార్తలు?" అని అన్నాది.

"ఏమిటది అక్కా, ఎవరు చెప్పితేనేమి? ఏమిటి నామీదనేనా?...ఎందుకు అలాగుచూస్తావు? నీముఖము నీవైఖరి చూస్తే ఏదో నామీద తుట్ట పడ్డట్లు ఉంది. అదేదో చెప్పివేస్తూ నీ ధర్మముంటుంది, చెప్పినతరువాత కలిగే క్షోభకంటె, నీ ఆందోళనముఖమువలన నాకు ఎక్కువ తాపముగా ఉంది, నాగుండెకాయ చీలిపోతున్నది. చెప్పే అక్కయ్యా అదేమిటో"

"నీవెప్పుడైనా మన రామారావును నీషికారులలో కలిసేవా? అత డెప్పుడైనా నీచెయ్యి పట్టుకొన్నాడా? నీవూ అతనూ ఎక్కడైనా కలిసి కూర్చొని మంతనాలు చేసేరా?... ఏమమ్మా దేనికీ జవాబు చెప్పవు?"

"అయితే ఏమి? నాపై వలపుఉన్నదన్నా లేకపోతే ఇద్దరమూ సరసులమునా? ఏమంటుంది జోగమ్మ?"

"సుందరీ, ఇదివరకే మన కీ గ్రామములో వేరి, మన నాన్న అమ్మ చూపినధైర్యానికి ఈగ్రామస్థులు నిలవలేక, వారిని కులమునుండి గ్రామమునుండి కూడా బహిష్కరించివేసేరు. ఇన్నాళ్లు అయిపోయిందిగదా అనిన్నీ, నాన్న పోయిన తరువాతైనా అమ్మ ముసలిది అయిన తరువాతైనా పూర్వపు కావేషాలు ఉండవుగదా అనిన్ని మన ఇంట్లోకి మనము వచ్చేము. ఈలాటి నీచవార్తలు, చిక్కులు రావచ్చుననిన్నీ, వస్తే మళ్లా ఇబ్బందొ

"సుందరం ప్రత్యుత్తరము! ఈయకుండా మేజోడు అల్లుకొంటూ కేశ్వాగు మదతకుర్చీలో చేరబడి చూస్తూ ఊరుకొన్నది."

వస్తుందేమో అనిన్నీ నీషికార్లు మానీమని అమ్మచెప్పింది, నీవు వింటేనా?..."

సుందరి ప్రత్యుత్తరము ఈయకుండా, మేజోడు అల్లుకొంటూ కేన్వాసు వాడతకుర్చీలో చేరబడి చూస్తూ ఊరుకొన్నది. భాగమ్మకూడా సుందరిముఖమందు ప్రతిఫలిస్తున్న భావోద్రేకముల విన్యాసములను అదేమాస్తూ దగ్గిరనే ఉన్న బల్ల మంచముమీద కూర్చొన్నది.

సుందరి ఆతల్లికూతురే. సాధ్యమైనంతవరకూ ఏ గొడబాలేకుండా ఉండేటట్లు ప్రవర్తించాలనే ఆమె కోరికకూడా. అలాగని అయిన దానికి కానిదానికి బెదురుతూఉండే అలవాటు ఆమెకు లేదు. అట్టినడవడి అప్రయత్నముగా వస్తూఉంటుంది. నోళ్ళవస్తుందని భయపడకుండా, ఆమెతల్లి తన అంతరాత్మ కోరిన ప్రకారము నడిచింది. వెలిరాగానే వెలితోపాటు స్వాతంత్ర్యముకూడా ఆమెకు బహిరంగముగా వచ్చివేసింది. వెలివేసేవారి తెలివితక్కువ ఇంత అంతకాదు. సాంఘికనియమములకు లొంగనివారిని దండించి బుద్ధి చెప్పాలని వెలివేస్తారు. కాని వెలిరాగానే, సంఘమునుండి తొలగిపోగానే, అక్కడఉండే నిరోధముకాస్తా పలచన కాగానే, నిజమైన స్వాతంత్ర్యము పైకి స్వేచ్ఛగా విజృంభిస్తుంది. సుందరితల్లిదండ్రులు వెలిపడగానే ఆగ్రామము విడిచిపోయి రాజమహేంద్రవరంలో ఒకమూలనెవ్వరిదిగా తమకు సంతుష్టికలిగేటట్లు జీవయాత్ర నడిపేరు. వీరేశలింగం పంతులుగారు స్థాపించిన హైస్కూలులో సుందరికి చదువుచెప్పించేరు. వీరేశలింగంగారు వారిపోషణలో ఉన్నపిల్లలకు స్వేచ్ఛ చూపలేకపోయినా, సుందరికిమాత్రము అన్యాయమైన నిరోధములు పెట్టకుండా తల్లిదండ్రులు పెంచేరు. ఆటలు, పాటలు, సభలు, షికార్లు, చదువు, చర్చ, — ఇన్నీ చల్లగా అబ్బినవి. భాగమ్మకూడా చదువుకొన్నది కాని ఆమెజననమే తల్లి వెలికి కారణమగుటచేత, గర్భములో ఉన్నప్పుడు తల్లికి కలిగిన బహిష్కారవేదనవల్ల భాగమ్మది పిరికిస్వభావము అయినది.

సుందరి ముఖము చూచిచూచి, భాగమ్మ తనహృదయములో ఉద్భవిస్తూ పైకి ఉబకకుండా ఉన్న భావసమూహమునంతా స్వరములోను, నేత్రములలోను సూచిస్తూ చెల్లిని పలుకరించింది. "అమ్మా, చెల్లీ, ఆరామరావుతోనా నీకా సల్లాపనిందలు! నీకతడు ఎంత మేనత్తకొడుకైనా, అత డొక్కమారైనా మనఇంటికి వచ్చి, అమ్మని చూడలేదుకదా. మన నాన్నతల్లికి వన మీద ఎంతక్రోధమో నీకే ఎరుగుదువు. ఆమె ఆస్తిలోనిది ఒక్కదమ్మిడైనా మన కిచ్చిందికాదు. అంతా ఆకూతురు కొడుకు రామారావుకే ఇచ్చివేసింది. ఇంతకూ ఆవెలి కదా కారణము. నిన్నేలాగు ఆరామారావు పలుకరించగలిగేడే! నీపెళ్లినాడు తాంబూలము పుచ్చుకోవడానికైనా రానివానికి నీతో మాట్లాడడానికి ఎంత సిగ్గులేకపోయిందే...... .."

"అక్కాయ్యా, నావల్ల అపరాధ మేమీ లేదు. రామారావు పలుకరిస్తే నేనూ పలుకరించేను. మాట్లాడితే మాట్లాడేను. అతడు రామారావు అయినంతమాత్రాన నేనెందుకు భయపడాలి? ఇంతకూ నీమరిదికి వానిపైని గౌరవమేకదా. అందుచేతకూడా మామూలు లాంఛనపు మర్యాద లోపముచేయరాదని నేను నటించేను ఎందుకు, నేనెప్పుడూ ఏమీ దాచలేదే నావివాహానికి పూర్వము, రామారావు నేను ఎప్పుడెప్పుడు కలిసేమో, ఎప్పుడెప్పుడు ఏమేమి మాట్లాడేమో చెప్పుతూ ఉండేదానినే......"

"అయితే ఇప్పుడు ప్రత్యేకముగా ఏమిటైనా జరిగిందా ఏమిటి?"

"ఏమీ లేదు. కడపటిసారి నన్ను ఒంటరిగా కలిసినప్పుడు, మామూలు పలకరింపులైనతరువాత, నా చెయ్యిపట్టుకొని నాభర్త నా పెండ్లికాలమందు ఇచ్చిన ఉంగరము, చిత్తువాచీ చూస్తూ, 'ఇది ఈదేశములో దొరకవే అని ప్రసంగిస్తూ' ఉంటే, ఎవరో లోకులో కాకులో చూస్తే చూసిఉంటారు. అందుకుకాబోలు ఈ గొడబఅంతా."

"చెల్లీ, నాకేమీ ఎప్పుడూ నీమీద దురభిప్రాయము లేదు. నీ కేదిన్నీ లాభాలాభములు మంచిచెడ్డలు ఆలోచించకుండా చేసే తొందర స్వభావము కలదానివి కావని నాకు తెలుసును; కాని నీమొగుడు ఏమనుకొంటున్నాడో అని నా ఆందోళనము. చిన్నతడు జరిగిచి పెండ్లాడేడుకాని రామారావు అన్నా, అతని

తల్లి అన్నా చాలాగౌరవము. అతనిచెవిని ఈనీలివార్త పడిఉంటే..." అని అంటూ భాగమ్మ మంచముమీద నడ్డి వాలిచింది.

౨

భీమారావు ఇంగ్లీషువైద్యము అభ్యసించినవైద్యుడు. చికిత్స అతనివృత్తిఅయినా, తోటలువేయించుట, మొక్కలకు అంట్లుకట్టుట అంటే అతనికి చాలాసరదా. తనవృత్తిమీదనున్న శ్రద్ధకంటె ఈపనులమీద శ్రద్ధ ఎక్కువ. ఈపనులంటే రామారావు తల్లికికూడా చాలా అభిమానము గనుక, ఆమెవద్దకు తరుచుగా భీమారావు వెళ్లుతూ, తానుచేస్తున్న నూతనశోధనాలు ఆమెకు చూపిస్తూ, ఆమె మెప్పుపొందుతూ ఉండేవాడు. కాని ఆమె ఇంటివైద్యము మాత్రము వైకుంఠమే చూస్తూఉండేవాడు. తనకే వైద్యము ఎందుకు అప్ప చెప్పదని భీమారావు వగస్తూఉండేవాడు. తనకంటె పెద్దపరీక్షలో ఉత్తీర్ణుడై తనకంటె ఎక్కువఖ్యాతి సంపాదించిన గోపాలము ఉన్నప్పుడు తనకేరావలని కోరుట ఒక తప్పని భీమారావు తలచలేదు.

రామారావు ఆగ్రామములో పెద్ద. ఆరోగ్యము లేకపోయినా, మంచిఆస్తిఉండడముచేతను, గ్రామములో చాలాతరములనుండి దర్జాగా కాలముగడుపుతూఉండే కుటుంబములోనివాడగుటచేతను, గ్రామానికి వచ్చేదొరలందరితోను పరిచయము ఉన్నవాడగుటచేతను, రామారావు అంటే అందరికీ చాలా గౌరవము. రామారావు ఆధునిక నాగరకుడు పూర్వపుకట్టుబాట్లు అంతగా లక్ష్యపెట్టక, కొంచెము స్వేచ్ఛగా సంచరించడానికి ప్రయత్నిస్తూఉండేవాడు. పూర్వపుకట్టుబాట్లకు వ్యతిరేకముగా సంచరించే సుందరి కనబడగానే, రామారావుకు ఒకవిధమైన సంచలనము కలిగింది. సుందరి షికార్లు, సుందరి విద్యాగంధము, సుందరినాగరక విలాసములు, సుందరి మాటసొంపు—ఇవన్నీ, రామారావుహృదయమును ఆకర్షించినవి.

సుందరిని రామారావు తరుచుగా షికారులలో కలిసేవాడు. ఒకపెద్దశిరీషవృక్షముక్రిందనున్న కావావైపు కూర్చొని సుందరి రామారావులు కులాసాగా మాట్లాడుతూఉంటే భీమారావు ఎక్కడనుండో వస్తూచూసేవు.

తననుగురించి సదుద్దేశము గౌరవము అందరికీ ఉండాలని భీమారావు ప్రయత్నించేవాడు. చక్కనిదుస్తులు ధరించడములో అతనికి ఒక పట్టుదల. ఏదిక్రొత్తమోడిదీకోటు, పంట్లాము, జోడు, టై, కాలరు, టోపీ అయితే వాటిని చెన్నపట్నంనుండి తెప్పించుకొనేవాడు. గ్రామములో పెద్దవాళ్లు వీధులలో కనబడ్డప్పుడు, వారియెడల గౌరవము చూపేవాడు. రామారావును ఎప్పుడైనా కలిస్తే మోటారు ఆపి వానితో ఒక్క నిముషమైనా మాట్లాడకుండా వెళ్లేవాడు కాడు. ఈవైఖరంతా చూసి రామారావు నవ్వేవాడు.

"భీమారావు... మోటారుఆపి, రామారావుతో కొంతసేపు మాట్లాడి సుందరిని, దగ్గిరనుంచి చక్కగా చూచి... నాల్గుమాటలు మాట్లాడిపోయినాడు"

మోటారుఆపి, రామారావుతో కొంతసేపు మాట్లాడి సుందరిని, దగ్గిరనుంచి చక్కగాచూచి, ఆమెతో కూడా నాల్గుమాటలు మాట్లాడి మోటారుఎక్కి పోయినాడు. మోటారునడుస్తున్నది కాని వానిధ్యానము బండీచక్రము మీద లేకుండెను. ఇదివరకు చాలామార్లు సుందరిని వీధులలో ఒంటరిగా దూరమునుంచి చూచేడుగాని, ఈరోజు సంభవించినదర్శనఫలము ఇంతకుముం దెప్పుడూ కలుగలేదు, రామారావు అభిప్రాయము ఏమైయుండును? సుందరి అభిలాష ఏలాగుఉండునో? రామారావుతల్లి సుందరితల్లి, ఇద్దరిఅభిప్రాయములమాట ఏమిటి? ఇవన్నీ ఏలాగున్నా తనకుమాత్రము సుందరిపైని మోహము కలిగింది అన్నమాట నిశ్చయమే కదా!

సుందరి కుటుంబానికి వెలికాబట్టి, ఎవరూ తగినవాళ్లు వాళ్లఇంటికి తరుచుగా వెళ్లరు; వెళ్లినా చాలాసేపు ఉండరు. భీమారావుకు అట్టినిర్బంధమేమీ లేకపోవడముచేత, అతనికే భాగమ్మతల్లి చికిత్సకొరకు వర్తమానము చేసింది. ముసలిదానికి జబ్బుగాఉన్నప్పుడు భీమారావు ఎక్కువసంతోషముతో వారింటికి తరుచుగా వెళ్లి వైద్యము చేస్తూఉండెను. కాని ఆమెదేహారోగ్యము కుదర్చలేకపోయినా, మనస్సుకు ఆరోగ్యము కుదర్చగలిగినాడు. భాగమ్మకు వివాహముకాదని నిశ్చయమై చాలాకాలమైంది; సుందరికైనా తగినభర్త దొరుకునా అని ముసలిది చింతిస్తూఉండేది. రామరావు కనబడ్డాడని పలుకరించేడని సుందరి చెప్పితే, రామారావు ఇంకా వివాహము చేసుకోలేదని తల్లి సంతోషిస్తూ ఉండేది. అట్టి ఆశలతోను. ఊహాలతోను కలవపడుతూ ఉన్న ఆమె వీనులకు అమృతమువంటి మాటలు ఒక సాయంకాలము భీమారావు పలికినాడు.

సుందరికైతే వివాహమైనది; కాని అంతగా సౌఖ్యము లేకపోయింది. తాను ఎరిగిన ఇద్దరిలోను ఎవరిపై ఆమెకు వాస్తవమైన వలపు ఉన్నదో సుందరి తర్కించి కనుక్కొనక పూర్వమే భీమారావుతో వివాహము నిశ్చయమై జరిగిపోయినది. రామారావు బయట పడలేదు. ఇంటికి రాలేదు. భీమారావు, కుటుంబన్నీ హితుడైనాడు. కోరువిచిది అడిగివేసినాడు. తల్లికి దుఃఖము కలుగుతుందనిన్నీ, వెలిలో ఉన్నా కోరి వరించినాడనిన్నీ, సిద్ధాన్నము తిన్నివేస్తే భోజనము మరిదొరకదనిన్నీ, సుందరి అతనితో వివాహమునకు అంగీకరించింది. ఒప్పుకొన్నది కాబట్టి భీమారావుమాటకు ఎదురుచెప్పకుండా సంచరిస్తూ ఉండేది. భీమారావు చాలాపిసినీ, కోపిష్టి, పంతగాడు. ఏదో అసౌఖ్యములో సుందరి పడి కొట్టుకొంటున్నాదని మాత్రము రామారావు శీఘ్రమే గ్రహించినాడు. ఆమాట సుందరి ఎప్పుడు ఎత్తలేదు. కాని ఎంత అణచి ఉంచినా ముఖములో హృదయము వికసించక మానదుగదా. అయ్యో! ఇట్టి సుందరికికూడా అసౌఖ్యము కలిగిందిగదా అని రామారావు దుఃఖించినా సుందరితో ఏమీ స్పష్టముగా అనకుండా ఆమెతో పూర్వమువలెనే పికార్లలో కలిసినప్పుడు మాట్లాడుతూ ఉండేవాడు. పూర్వముసుందరి; ఇప్పుడు భీమరావు భార్య; అంతే భేదము.

ఇంతగాఢ ఉన్నప్పుడు సుందరి రామారావుల వలపు నీలివార్త భీమారావు వింటే ఏమి చేస్తాడోగదా అని భాగమ్మభయము.

3

"సుందరీ, నీమొగుడేమైనా అన్నాడే?"

"చికాకుపడడము, కసరడము, పరధ్యానంగా ఉండడము తప్ప వేరేమీ బయలుపడలేదు. ఆపేరైనా తలపెట్టలేదు. మునుపు అప్పుడప్పుడు అడిగేవారు రామారావు కనబడ్డాడా, మాట్లాడినావా. అని నీలివార్త వినో, ఎందుచేతనో కాని ఆమాట ఎత్తడైనా ఎత్తలేదు. ఏమై ఉంటుందనుకొంటావు?"

"అతనిపై ఖరంతా చూస్తే అనుమానంగానే ఉంది. స్పష్టము కావడానికి ఈరోజు భోజనాలదగ్గిర అడిగి చూస్తా."

"అక్కయ్యా, ఎందుకాగొడవ. ఊరుకోకూడదూ అదిగో మోటారుచప్పుడు. ఇంతవేగిరముగా డాక్టరు ఈరోజు వచ్చివేసేరు? ఎనిమిది ఇప్పుడేకదా కొట్టింది."

"పద, భోజనానికి పద."

భోజనము చేస్తూఉంటే "భీమ ఏమిటివిశేషాలు ఊర్లో?" అని భాగమ్మ కదిపింది. మౌనమువహించిన ఋషివలె మాట్లాడకుండా వడ్డించినదానిని తింటూ ఏదో ఆలోచిస్తూఉన్న భీమారావు తుళుక్కుపడ్డట్లు

వాదినిగారి వైపుచూసి ఊరుకొన్నాడు. సుందరిభాగమ్మలు మొగమొగాలు చూసుకొన్నారు.

"వైకుంఠము ఊర్లోలేదు కదా, ఇప్పుడు జరుగరు వస్తే ఎవరిని పిలుస్తారో!" అని డాక్టరు మొగమువత్తకుండానే ఊరుకొన్నాడు.

"భీమం, ఈమధ్య రామారావు ఎప్పుడైనా ..''

"నీకెందుకు ఆ అధికప్రసంగము. నీకు బుద్ధిలేదు. ఊరుకో" అని పైకివస్తున్న కోపమును అణచుకొంటూ, పళ్లు పటపట కొరుకుతూ, "ఛీ, వాడు పాపి" అని ఒక్కమారు ఛీకరించి, కంచము విడిచి పోయినాడు.

"నిశ్చయమేనా?"

"కావచ్చును. కాని ఏప్రమాదము జరగవలసి ఉన్నదో!" సుందరి భోజనానంతరము తాంబూలము, పాలు, దాసీద్వారా పడకగదిలోకి పంపివేసి, తాను అక్కయ్యదగ్గరే ఉండిపోయింది. అక్కచెల్లెలు చాలాసేపు ఈసంగతే మాట్లాడుకొన్నారు. మరింక కోపము వచ్చింది, అనుమానం కలిగింది. కాబట్టి దాంపత్యమేలాగు నడుస్తుందో అని భాగమ్మ ఆందోళనము. రామారావు భీమారావులు ఏమిచేసుకొంటారో, ఏమి ఉపద్రవము వచ్చిపోవునో అని సుందరిభయము. రాత్రి చాలా అయింది, పడుకొందామని రాత్రికట్టుకొనే చీరతో పను మేడమీదికి వెళ్లగానే, వసారాలో తిరుగుతూ ఉన్న భీమారావు సుందరిని చూచి చేయిపట్టుకొని గదిలోనికి తీసుకోపోయినాడు. కాని ఒక్కమాటైనా మాటాడలేదు.

ఏవైపునుండో చిన్నమేఘం లేచింది. రివ్వుమని గాలివేస్తూఉంటే, కిటికీతలుపులు బడబడమని కొట్టుకొంటూ ప్రళయచిహ్నాలువలె సుందరిని బెదరగొట్టుతూ ఉన్నవి. భీకరమైనగాలివాన, గాఢమైనచీకటి, ప్రౌఢమైన నిశ్శబ్దము. రామారావు భీమారావులకథ, అక్కయ్య చెప్పిన మాటలు, తాననుకొన్న ఊహలు, ఇన్నీకలిసి సుందరిని కలవరపెట్టుతూఉంటే, కంటికి కునుకురాక పరుపైపొర్లుతూ, బెదరిపోయిన లేడివలె సుందరి తహతహలాడుతూఉన్నది. ప్రక్కనున్న పరుపుమీద భీమారావు టోకరుకొట్టుతూ సింహమువలె పరుండిఉన్నాడు. వీథితలుపు దబదబమని ఎవరో బాదుతున్నట్లు వినబడుతూఉంటే, ఇక సుందరి మనోవైకల్యము వర్ణించుటఎందుకు?

తులుక్కుపడుతూ 'భీమం భీమం' అని సుందరి అరిచింది. కళ్లునులుపుకొంటూ డాక్టరులేచి "ఎందుకా భయము? కలకన్నావా ఏమిటి?" అని అడుగుతూఉంటే దబదబమని వీథితలుపు చప్పుడు వినబడ్డాది. "ఎవరు ఆ తలుపు" అంటూనడుమీదనుంచి జారిపోయిన లుంగీ సర్దుకొంటూ, చేతిలాంతరు, తాను క్రిందికి దిగివచ్చేడు. ఈ లోపున, ఏమిలేదన్నా ఒకవందమార్లైనా కేకల, చప్పుడు వినబడి ఉంటుంది.

తలుపుతీయకముందే "డాక్టరుగారు, వేగంగా రండి వ్యవధిలేదు." అని వచ్చినవాడు లాంతరువెలుతురుచూస్తూ అరవడము ఆరంభించేడు. వానితో ఏదో మాట్లాడి లోపలికి పరుగెత్తుకొనివచ్చి "సుందరీ, ఆవిల్లబాణాలే; భాగం! తోలుసంచితే; చూడు నల్లపెట్టెలో ఉన్న ఆనెపోనుబుడ్డి నల్లది ఈలాగు అందియ్యి." అని వచ్చినసేవకునికంటె ఎక్కువ గాభరాతో భీమారావు ఇటుఅటు పరుగెత్తినాడు.

"అక్కయ్యా, ఏమిటే, ఈరాత్రివేళ ఎక్కడికి ఒక్కరే వెళ్లుతున్నారు? ప్రళయమువలె ఉన్న ఈగాలివానలో ఎందుకే ఆపత్తిడము? వాగుండే జల్లు జల్లు మంటున్నదే."

"అనాథురివానిని అడిగితే రామదాసు పంపేడట నిన్న రామారావుకు అకస్మాత్తుగా మూర్ఛవచ్చినదనిన్నీ వైకుంఠము ఊర్లో లేకపోవడముచేత నీమొగుడిని పిలిచేరు అనిన్నీ చెప్పేడు."

"ఆ! రామారావుకే! ఏమిటే! మూర్ఛా! బావ వైద్యమున్నా? బావనే ఎందుకి పిలవాలే అక్కయ్యా, గోపాలమును పిలవలేక పోయినారా? అక్కయ్యా, ఈపిడుగులు గాలి ప్రళయము, రామారావు అకస్మాత్తు మూర్ఛ, బావవైద్యము— ఇవేవీ నాకు నచ్చలేదు."

"ఏమిటి అంటావు?"

"రామారావు చచ్చిపోడుగదా!"

"పిచ్చివత్తిందా ఏమిటి?"

"బావ పట్టుకొవెళ్లిన మందు విషముకాదుగదా!" ఇతనిని ఎందుకు పిలిచేరే! రాత్రే నీవున్నూ రామారావు

పేరు ఎత్తేవు? ఆకాశము పడిపోలేదుగదా! ఘోరంగా ఉందే!" అని సుందరి గందరగోళం పడుతూఉంటే, పిడుగులు ఎడతెరిపిలేకుండా రాలుతూఉంటే, గాలి కుక్కలు అరచినట్లు మొర్రపెట్టుతూఉంటే, అక్కచెల్లి మేడక్రింద ఆఫీసుగది ప్రక్కగదిలో ఒకరిని ఒకరు పట్టుకొని కూర్చొన్నారు. పిడుగులు అక్కడికిరావా! వర్షం, గాలి, చీకటి, పిడుగులు, రామారావు మూర్ఛ, భీమారావు వైద్యము వీటిమధ్య సుందరిమనస్సు పడిపోయింది. ఏమీ తోచకుండా ఆగదిలో దాగున్నారు. తెల్లవార వచ్చింది. డాక్టరువచ్చి, ఆఫీసులో చలికిలపడ్డాడు. తామున్న గదితలుపు సందులలోనుంచి సుందరి డాక్టరుని అదేచూచి, అక్కకు చూపించింది. కొంతదిగులు, కొంత సాహసము కలవాడు విచారిస్తూ కూర్చొన్నట్లు డాక్టరు రెండుచేతులమధ్య బుర్రపట్టుకొని బల్లపై అని కుర్చీలో చతికలపడి ఉండడము అక్కచెల్లి చూసేరు. గాలివర్షం చల్లారిపోయినవి. చూరుచినుకులు మాత్రము మిగిలి ఉన్నవి.

తెల్లవారిందిగదా అని మెల్లగా తలుపుతీసుకొని అక్కచెల్లెలు పైకివచ్చివేసేరు. బెదరిపోయిఉన్న సుందరి ముఖము భాగమ్మచూచి "అమ్మా, ఎందుకే అలాగు బెదురుతున్నావు?" అని అడిగింది.

"అక్కయ్యా, రామారావు చచ్చిపోయినాడు. చంపలేదుగదా డాక్టరు. ఔషధము లేకపోయిఉంటే బ్రతికిఉండునా?" అని సుందరి గద్గదముగా అన్నది.

"నీకేమి మతిపోయిందా ఏమిటి? చచ్చిపోతే చచ్చిపోయిఉంటాడు. ఎవరు ఆచంపివేసినవారు? ఎందుకు చంపివేస్తారు?" అని భాగమ్మ చీకాకుపడ్డది.

"అహా! వైకుంఠం లేకపోతివిగదా. ఆరామారావుపాలింటికి యమదూతవలె వచ్చింది ఆపురుటికేసు. భీమారావును ఎందుకు పిలిపించేరే."

పిచ్చిఎత్తిందా ఏమిటి? ఊరుకొంటావా లేదా. ఎందుకానోడబి! రామదాసే పిలిపించేడు. ఎందుకా దురూహాలన్నీ? రామారావంటే రామదాసుకు ఎంతో ప్రేమ; గౌరవమున్నూ. ఆఇంటివైద్యము తనకు రావాలని బావ ఎన్నాళ్లనుండో తంటాలుపడుతున్నాడు కాదూ! మరొకలాగు ఎందుకు జరుగుతుంది? ఊరుకో! ఇంతకూ నీకెందుకు ఊగోడబంతా!

"నేనే కారణం. నీ నీలివార్త అనుమానం. నేను నమ్మను. ఉ! కాని. అయిపోయిందిగదా! కాబట్టే ఆ ప్రళయము!"

"పద, కాఫీచేసుకొందాము. పద."

భీమారావును చూడడానికి గోపాలము వచ్చినాడు. ఇద్దరు డాక్టర్లు గదిలో చాలాసేపుకూర్చొని, ఏదో చర్చించినారు. రామారావుకు చేసినవైద్యముగురించి ప్రసంగించినపుడు భీమారావుచేసిన చికిత్స చాలాతప్పు అని గోపాలము నిష్కర్షగా నొక్కిచెప్పినాడు. స్ట్రిక్నీను అనేది ఒకవిషము. తక్కువ మోతాదులో ఇస్తే మందున్నూ, ఎక్కువైతే విషమున్నూ; దానిని కొన్ని కొన్నిస్థితులలోనే ఇవ్వవచ్చునుగాని, కొన్నిటిలో ఇవ్వకూడదు. రామారావు మూర్ఛకు స్ట్రిక్నీను సూది ద్వారా అంతమోతాదు ఇచ్చుట చాలాతప్పు చికిత్స అని గోపాలము ఖండించినాడు. భీమారావువాదము మనకంతగా తెలియదు. భీమారావు అంతగా వాదించలేదు. తానుచేసినది పొరపాటని ఒప్పుకొన్నాడా? మానానికి అర్థము తెలియదు. గోపాలము కొంతసేపు ఈలాగు వాదించి, తన అభిప్రాయముచెప్పి, లేచి వెళ్లిపోయినాడు.

రామారావు చావుకు స్ట్రిక్నీను వైద్యమే కారణమా? భీమారావు పొరపాటా లేక బుద్ధిపూర్వకమా?

గోపాలము వెళ్లిపోగానే భీమారావు ఇంటిలోనికి వచ్చి, సుందరిని పిలిచి "సుందరీ! నాశరీరములో ఏమీ బాగాలేదు. ఈగ్రామము విడిచి కొన్నాళ్లు పాటు దగ్గిర సముద్రము తీరమైన రామపట్నంలో ఉండడానికి నిశ్చయించేను; 10 గంటల ప్యాసింజరులో పోదాము. అన్నీ సిద్ధముచేయి." అని ఆజ్ఞచేయగా, "నేను మీతోరాను! రాలేను" అని సుందరి ఆలోచనచేయకుండా మాట్లాడినట్లు వెంటనే జబాబు చెప్పివేసింది.

"ఊ! ఏమిటి అన్నావు. ఆ! రామారావా, చచ్చిపోయినాడు."

"అయిందిగదా! నేనెందుకు?"

"నాకు అస్వస్థతగా ఉన్నాదంటే నీవు దగ్గిర లేకపోతే ఏలాగు? అని ధ్వని చేసేడు అతడు.

౫

ఊరికి బయటఉన్న ఒకచిన్న ఇల్లు అద్దెకు తీసుకొని అందులో భార్యాభర్తలు, ఒకదాసీగి కాలము నడుపుతున్నారు. గదివిడిచి డాక్టరు పైకిరాడు. ఏదో ఒక గ్రహావేశమువల్ల బాధపడుతున్న వానివలె సంచరిస్తూ ఉండేవాడు. ఎవరితోనూ మాట్లాడేవాడు కాడు. ఆంధ్రపత్రిక, భారతి, సాహితి, స్వరాజ్య మొదలైనపత్రికలు వచ్చేవి. ఏదీ చదివేవాడు కాడు. ఉత్తరాలువస్తే ఎక్కడనుంచి వచ్చేయో చూడడమేకాని చదవడము లేదు. సుందరిని రమ్మన్నాడుకాని సుందరితోనైనా కాలముగడపలేదు. ప్రొద్దున్న సాయంత్రము షికార్లు వెళ్ళేవాడు. ఉన్నకాలమంతా గదిలో కూర్చొనుట, మంచముమీద పరధ్యానముగా చూస్తూపరుండుట, అతనినిత్యకృత్యములు. చింకిబట్టలు, మాసినగడ్డము, మురికిపట్టినఒళ్లు, మాడిపోయినముఖము— ఇవి అతని శరీరసౌఖ్యచిహ్నాలు.

"ఇదేం చిత్రమో, శరీరములో బాగులేకపోతే, ఏదో మందో చికిత్సో కావాలిగాని ఈలాగు మరింత ఖిన్నుడై, సరిగ్గా కావలసినభోజనసదుపాయమైనా చూసుకోకుండాఉంటే, ఎన్నాళ్లకు ఈరోగముకుదురుతుంది! ఇదంతా చూసే శరీరముకాదు, ఇక్కడ జబ్బుగా ఉన్నది. ఏసంగతీ చెప్పరు. ఏ ఊసు ఎత్తరు. ఇంతమనోబాధ ఎందుకుపడాలో! నేనుకూడా సౌఖ్యము కలుగజేసుకోకుండా ఎన్నాళ్లు ఉపేక్షించేది? నామీదే ఈజుగుప్సఅంతానా అంటే నన్నెందుకు తీసుకోరావలె? నేను రానన్నానే. నన్ను దండించడానికా! నావ్యధకంటె అతనిబాధే తీవ్రముగాఉందే. ఇంటిఊసు, ఊరు ఊసు ఎత్తరు. దాసిదానితో నేను మాట్లాడుతూ ఉంటే పళ్లు పటపటమని కొరికి వెడిపోతారు. నామీది నీవార్త, రామారావువైద్యము, ఇక్కడికి వెళిపోరావడము—అంతా కలిపితే ఒకచిత్రముగా ఉంది. ఈ జుగుప్స రానురాను స్థిరమై పిచ్చిఅవుతుంది. దైవమా, ఏమిదారి? దగ్గిర అక్కయ్యైనా లేదుగదా; సలహా చెప్పలేకపోయినా ఊరడించగలుగును. ఊర్లోకి ఎక్కడికైనా వెళ్తాను అంటే అటంకపరుస్తారు." అని తనలోతాను విలపిస్తూ ఇంటిచుట్టూ ఉన్నఅంటుమామిడితోట వీధిద్వారమువద్ద భర్తకొరకు ఎదురుచూస్తూ సుందరిసంధ్యాకాలసమయాన నిలుచున్నది.

సంధ్యాకాలము నడిచిపోయినది. కనుచీకటివేళకు భీమారావు ఇల్లుచేరినాడు. అంతవరకుకూడా అక్కడనే ఎదురుచూస్తూ అబుద్ధిపూర్వకముగా ఒక చిన్నగీతము పాడుతూ సుందరి నిలుచుండిఉండెను. కొంతదూరమునుండీ వినబడుతూ ఉన్న ఈసంగీతమాధుర్యము భీమారావుకూడా రుచిచూచి, కొంచెము సంసారప్రపంచములోనికి మళ్లేను. అట్టి భగ్నద్వారమువద్దే చల్లనిచూపులతో చేరదీస్తే, ఆక్షణమువరకు చెవులలో పడుతూఉండేన గీతస్వరముల మాధుర్యము మేళమై చూపుల చల్లదనములోను ముఖము సౌందర్యములోను, చెక్కిళ్లకులుకులోను మిశ్రమై సుందరి సహృదయతను మూర్తీభవింపజేసి భీమారావును పిచ్చిప్రపంచమునుండి తప్పింపజేసినది. అప్రయత్నముగా పూర్వపుభీమారావు బాహ్యముగా వ్యక్తమైనట్లు కనబడ్డాడు. సుందరిముఖమువైపు అదేచూస్తూ నిలుచున్నాడు. "దొడ్లో నీళ్లుతోడించి ఉంచాను. చల్లనినీళ్లలో స్నానముచేసి, ఆనందించరాదా" అని సుందరి కోమలముగా లాలనచేసింది. స్నానముచేస్తూ ఉంటే ఆడిస్తున్న పిల్లవాయువుతో మేళవింపజేసి మరొకగీతము పాడుతూ భర్తసేవ చేసింది.

"సుందరీ టీ ఉందా?" అరటిపళ్లు, మిఠాయి తిని, టీ త్రాగుతూ "నీకు తెలుసునుగదా" అని భీమారావు అడిగినాడు.

"ఏమిటి? నాకు తెలిసినవి తెలియనివి చాలా ఉన్నవి" అని సుందరి జవాబుచెప్పుతూ ఉన్నప్పుడు, భీమారావు కళ్లు టీ గిన్నెమీదనుంచి సుందరి ముఖవిలాసములవైపే ఉన్నవి. సుందరి హృదయము ఆప్రశ్నకు చలించి ముఖములో వ్యక్తమైనది. సుందరికి తెలిసిన కథ వేరు; భీమారావుకు కావలసిన జవాబు వేరు. రెండూ అత్తలేదు. భీమారావు ఒక్క పెద్దకేకవేసి, ఆగిన్నె అక్కడపారవేసి, గదిలోనికి లేచిపోయినాడు.

సుందరి క్షోభ ఇంతా అంతా కాదు. తాను జయించి సుఖపడే చక్కని సమయము ముక్కలైపోయినది. మొదటి భీమారావుపోయి మళ్లా రెండో భీమా

రావు ప్రవేశించేడు. నాటకము మొదటికి వచ్చింది "ఆ జబాబు ఎందుకుచెప్పేను, ఆముఖము ఆలాగు ఎందుకు మారిపోయింది; ఆపాడుహృదయము ఆలాగుఎందుకు చలించింది. దైవమా! అక్కయ్యా!" రామారావు చచ్చి సాధిస్తున్నాడా!

"నే నీరోజున మీతో షికారు వస్తాను."

"నీకోసము నేను ఆగి ఉండలేను. లింగంకాఫీ హోటేలుదగ్గిర ఉంటాను. వచ్చి కలుసుకో" అని అంటూ భీమారావు వెళ్లిపోయినాడు. తలుపులన్నీ వేసుకొని, దాసీదానికి ఇల్లు అప్పచెప్పి, సుందరి బయలుదేరింది. అనుకొన్నస్థలముదగ్గిర ఇద్దరూకలిసేరు. భీమారావు ప్రక్కకుచేరేసరికి, ఏదోవింతవాసన వేసింది. "ఏమిరా దైవమా ఇదికూడానా?" అని సుందరి కన్నీరు పెట్టుకొన్నది.

షికారంతసేపు ఏమీమాటలులేవు. తిరిగివస్తూ ఉన్నప్పుడు రోడ్డు ప్రక్కపడిఉన్న ఒకడు కనబడ్డాడు. వానితలమీద తగిలిన దెబ్బనుండి రక్తము కారుతూఉంటే ఏదోపెట్టుతూఉన్న ఆపేది ఒక్కరె కనబడ్డది. ఆప్రక్కనే బ్రద్దలైన కల్లుబిడ్డి, మోకుత్రాడు, చెట్లుగీసే పెద్ద కత్తి పడిఉన్నవి. సుందరి వానిని చూసి, భీమారావు చేయిపట్టుకొని ఆపి పడి ఉన్నవానిని చూపించి, ఏదో, చెప్పబోతూఉంటే, "ఇంత కానచ్చింది నాగలి, వీడికా నా వైద్యం" అని కేకవేసి, సుందరిచేతులు విడిపించుకొని, గబగబమని పరుగెత్తిపరుగెత్తి భీమారావు పోయినాడు. పెద్దడాక్టరు, మంచిపిరివిగావృత్తిఉండేది. పెద్దపెద్దవాళ్లను చూస్తూ, చికిత్సచేస్తూ ఉండేవాడు. ఆఖరివైద్యం, రామారావు జ్ఞప్తికివచ్చేరు. తన ఊరు, తన వైద్యవృత్తి, తానంటే ప్రాణముపెట్టే తనరోగులు, ఇవన్నీ జ్ఞాపకమునకు ఒక్కమారు తుపానుప్రవాహము వలె భీమారావు చైతన్యము ముంచివేసినవి. అందులో



"చదువు ఈ ఉత్తరము" అని పేలిచ్చేడు."

కొట్టికొనిపోయిన భర్తకొరకు సుందరి మెల్లగా ఏడుకొంటూ ఇల్లుచేరింది.

భీమారావు గదిలో తలుపులు వేసుకొనికూర్చొని ఏదో వ్రాస్తూ ఉండెను.

తెల్లవారకమునుపే, సుందరి లేవకముందే, కాఫీ త్రాగకుండానే లేచి, పైకివెళ్లి మామూలుకంటె చాలా వేగిరముగా తిరిగివచ్చివేసి "సుందరికోసము వెతుకుతూ దొడ్లో పందిరి దొండకాయలు కోస్తూఉన్న భార్యను చూసి "సుందరీ, వాడు అక్కడ లేడు. ఇంటికి తీసుకొపోయినారు కాబోలు. వాడిని నిన్నచూడలేకపోయినాను. ఇక వైద్యంమళ్లా ఆరంభించాలి. ఎన్నాళ్లు ఈలాగు." అని ఏమేమో చెప్పేడు. ఎవరు, ఏమిటి అని అడిగితే, ఏమి ఉపద్రవము సంభవిస్తుందో అని, అంతటికి చిరునవ్వు నవ్వుతూ తలఊపుతూ దొండకాయలు కోస్తూ భర్తకు తన వికసించిన ముఖము చూపుతూ ఆమాటలు ఆనందముతో విన్నది సుందరి.

భీమారావుకుకూడా శాంతి కలిగింది.

"సుందరీ, సుందరీ, ఉత్తరమువచ్చింది. రా, రా, చదువుదాము, రా" అని కేకలువేస్తూ, గెంతులువేస్తూ,

సుందరికొరకు ఇల్లంతా తిరిగేడు భీమారావు. సుందరి దొడ్లో నీళ్లుపోసుకొంటూఉన్నది. కడతేరా స్నానము చేయనీయకుండా, కబ్బా, చీరచక్కగా కట్టుకోనీయకుండా, జుత్తుసర్దుకోనీయకుండా, సుందరిని చెయ్యి పట్టుకొని భీమారావు వరాండాలో మేజాబల్లదగ్గిరికి తీసుకొనివచ్చి కూర్చుండబెట్టేడు.

"చదువు, ఈఉత్తరము" అని చేతికి ఇచ్చేడు. ఆఉత్తరము అప్పుడే పోస్టుజవాను తెచ్చిఇచ్చేడు. దానికోసము ఆఉదయమునుండి భీమారావు ఎదురుచూస్తూ ఉండెను. భీమారావు వారములోజులక్రిందట వ్రాసిన ఉత్తరానికి జవాబుగా గోపాలము డాక్టరు వ్రాసినాడు. రామారావు వైద్యము అయినతరువాత భీమారావు గోపాలముతో కొంతసేపు చికిత్సనుగురించి ముచ్చటించి ఉండిరి గదా, దానిపర్యవసానము ఈఉత్తరప్రత్యుత్తరములు. 'నీవాలాగు ఎవరికీచెప్పకుండా వెళ్లిపోవడము చాలాతప్పు. నీవు ఇట్లాచేస్తావని తెలిసిఉంటే నిన్నంత తీవ్రముగా ఖండించిఉండకపోయి ఉందును. నాఖండనకు ప్రతికూలముగా ఒక్కమాటైనా చెప్పకుండా నీవు ఊరుకొనుటచేత నాలోనాకు సందేహము కలిగినది. నావాదన సరియైనదేనా, నీవుచేసినచికిత్సకు ఏమైనా ఆధారమున్నదా అని ఆలోచిస్తూ గ్రంథపరీక్ష చేస్తే నీవు అవలంబించిన పద్ధతికి సబబు లేకపోలేదని స్పష్టమైనది. ఆసంగతి నీకు తెలియజేదామని వెంటనే నీఇంటికి వచ్చేను. నీవు శరీరములో బాగులేదనిచెప్పి, సముద్రతీరనివాసము కోసము వెళ్లిపోయినట్లు భాగమ్మచెప్పింది. నాఖండన నిన్ను నొప్పించినదో, రామారావు మరణము నిన్నెంత దుఃఖపెట్టియుండునో అని మేమందరమూ విచారించినాము. నీవు ఉన్నస్థలము సరిగా మాకు తెలియనందున ఇన్నాళ్లు ఊరుకొన్నాము. ఊరంతా నీకొరకు ఎదురుచూస్తున్నది. రామదాసు ఇంటివైద్యం నీకొరకు కనిపెట్టుకొని యున్నది. నేను ముసలివాడను అగుటచేత నా వృత్తి అంతా నీదేఅగను. కాబట్టి ఈఉత్తరము చూడగానే బయలుదేరి రావలెను. నీవు ఆలస్యముచేస్తే మేము వస్తాము.' అని గోపాలము వ్రాసిన ఉత్తరము చదువుతూ సుందరికూడా ఆశ్చర్యపడింది.

"చూసేవా, నేను చంపివేయలేదు. నేను ఎంత తంటాలుపడ్డా, సూదితో ఎంతమందు ఎక్కించినా లాభములేక పోయింది" అని భీమారావు సంతసముతో పలికినాడు. "అయితే రేపు వెళ్లిపోదాము" అని మెల్లగా అన్నది సుందరి. "తప్పకుండా—భాగమ్మసంగతేమరచిపోయినాను." "నాపేర వ్రాస్తున్నది. వస్తున్నామని తంతి ఇత్తాము."

సవరణ

భారతి యొంమిదవ సంచికయందు శ్రీయుత గోటేటి జోగిరాజుగారిపేర 'మురళిగాన సుధాకర! ముద్దుకృష్ణ!' అను పద్యమును ప్రకటించినాము. అది పొరపాటు. ఆ పద్యమును రచియించినవారు శ్రీయుత పెమ్మరాజు వెంకటరావుగారు.

—సంపాదకుడు.